క్లుప్తంగా

ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి



మంగపేట: ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి అని ములుగు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అజ్మీరా ప్రహ్లాద్ అన్నారు. మండలంలోని కమలాపురం నుంచి మంగపేట మీదుగా కోమటిపల్లి, బోరునర్సాపురం, చెరుపల్లి, తిమ్మంపేట, బాలన్నగూడెం, మల్లూరు వరకు ఆయన మంగళవారం 300 బైక్‌లతో భారీ ర్యాలీ చేపట్టి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో పూర్వం నుంచి అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉంటున్న గిరిజన, గిరిజనేతర మధ్య రాజకీయ పార్టీలు గిరిజన, గిరిజనేతరులు అంటు విభజించి పాలిస్తున్నారని అన్నారు. జిల్లా అధ్యక్షుడు చింతలపుడి భాస్కర్‌రెడ్డి, లోడె శ్రీనివాస్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



వాజేడు: వాజేడు సొసైటీ అధ్యక్షుడు యగ్గడి అంజయ్య, కృష్ణాపురం ఎంపీటీసీ చిట్టిబాబు, పాయబాటల గ్రామానికి చెందిన కాకర్ల పూడి శ్రీనివాస రాజు మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. భద్రాచలం ఎమ్మెల్యే, ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం వీరయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం

వాజేడు: ప్రజా సంక్షేమం కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే, భద్రాచలం కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య అన్నారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణతో కలిసి మంగళవారం వాజేడులో ప్రచారం చేశారు. అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. చిడెం మోహన్ రావు, ఆదినారాయణ, ప్రసాద రాజు, వాసు, జగన్, విక్రాంత్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్, బీజేపీలను ఓడించండి

ఏటూరునాగారం: బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలని జిల్లా ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల భిక్షపతి అన్నారు. మంగళవారం మండలంలోని కొండాయి గ్రామాన్ని ఆయన సందర్శించి ప్రజలతో మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థి సీతక్కకు మద్దతుగా ఆదివాసీ గిరిజన గ్రామాలు పర్యటించామన్నారు. నాయకులు కర్వంపల్లి సారయ్య, ఇనుముల సుధాకర్, సతీష్, సాంబయ్య, ఝాన్సీ, స్వరూప పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

రేగొండ: మండలంలోని భాగిర్థిపేట గ్రామానికి చెందిన పెండల సమ్మయ్య, దాసరి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుందూరు విద్యాసాగర్ రెడ్డి పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. సర్పంచ్ భాస్కర్, జెడ్పీకోఆప్షన్ సభ్యులు రహీంపాషా, ఉప సర్పంచ్ యాకుబ్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

మహదేవపూర్: మండలంలోని వివిధ గ్రామల్లోని పోలింగ్ కేంద్రలను మంగళవారం తహసీల్దార్ లక్ష్మిరాజయ్య, ఎంపీడీఓ రవీంద్రనాథ్ పరిశీలించారు. విద్యుత్, మరుగుదొడ్లు, ఫ్యాన్స్ తదితర ఏర్పాట్లపై ఆరా తీశారు.

గొత్తికోయలకు అండగా బీఆర్ఎస్



ములుగు: మాట్లాడుతున్న నాగజ్యోతి



ములుగు రూరల్: ప్రచారం నిర్వహిస్తున్న నాగజ్యోతి



వెంకటాపురం(ఎం): పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

ములుగు: గొత్తికోయలకు రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రయం ఇచ్చి అండగా నిలిచిందని జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ధనసరి అనసూయ పొంతలేని విధంగా మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలను అయోమయానికి గురిచేస్తుందని అన్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల కాంట్రాక్టు వర్కులు చేసి అక్కడి సంపాదనను తీసుకుని వచ్చి నియోజకవర్గంలో ఓటర్లకు పంచిపెడుతుందని ఆరోపించారు. గంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, తాటి కృష్ణ, కొమురం ధనలక్ష్మీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, గజ్జి నగేష్, ఆరెందుల కుమార్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు విజయరాం నాయక్ పాల్గొన్నారు.

సీతక్కకు ఓటమి భయం పట్టుకుంది..

వెంకటాపురం(ఎం): శాసనసభ ఎన్నికల్లో ఓడిపోతాననే భయంతోనే ఎమ్మెల్యే సీతక్క బీఆర్ఎస్ పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తుందని ఆ పార్టీ ములుగు, వెంకటాపురం, గోవిందరావుపేట మండలాల ఎన్నికల ఇన్‌చార్జ్ సాంబారి సమ్మారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్‌లను విమర్శించే స్థాయి సీతక్కకు లేదన్నారు. నర్సాపూర్, కేశవపూర్, నారాయణగిరిపల్లె గ్రామాల నుంచి సుమారు 50 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, నాయకులు పోరిక హర్జినాయక్, గై అశోక్, బుర్ర సమ్మయ్య, మల్క రమేష్, పోశాల వీరమల్లు ఉన్నారు.

ములుగు రూరల్: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. మండలంలోని పాట్లాపూర్, పత్తిపల్లి, చింతలపల్లి, కొడిశలకుంట, చిన్నగుంటూర్‌పల్లి, పులిగుండం, జగ్గన్నపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీలోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సతీష్‌రెడ్డి, మహేష్‌నాయక్, బైకాని సాగర్, మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్‌కుమార అజ్మీర దరమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: ములుగు ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపించుకుందామని జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, మండల పార్టీ అధ్యక్షుడు సునీల్‌కుమార్, సీనియర్ నాయకుడు సప్పిడి రాంనర్సయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని 12వ వార్డులో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు ఆదేశాల మేరకు ప్రచారాన్ని జోరుగా సాగించారు.

ఎన్నికల్లో ప్రజలనే నమ్ముకున్నా..



వెంకటాపురం(ఎం): పాపయ్యపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సీతక్క



భూపాలపల్లి రూరల్: ప్రచారం నిర్వహిస్తున్న సీతక్క

- ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క

వెంకటాపురం(ఎం): అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం బీఆర్ఎస్ పార్టీ డబ్బులను నమ్ముకుంటే తాను ప్రజలను నమ్ముకున్నానని ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధనసరి సీతక్క అన్నారు. మంగళవారం మండలంలోని సింగరకుంటపల్లి, పాపయ్యపల్లి, నర్సాపూర్, కేశవపూర్ గ్రామాల్లో సీతక్క ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ పదేళ్ల పాలనకు ప్రజలు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో తనను ఓడించేందుకు ప్రగతిభవన్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థికి పైసలు అందుతున్నాయని ఆరోపించారు. కేటీఆర్ బినామీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి అని విమర్శించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు మల్లాడి రాంరెడ్డి, జిల్లా నాయకుడు గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ, నాయకులు చక్రపు శ్రీనివాస్, బండి శ్రీనివాస్, మిల్కూరి అయిలయ్య, మామిడిశెట్టి కోటి తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: ఎన్నికల్లో చేతి గుర్తుకు వేసే ఓటుతో బీఆర్ఎస్ పదేండ్ల అహంకారం పోవాలని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మంగళవారం భూపాలపల్లి మండలం ములుగు నియోజకవర్గంలోని గుర్రంపేట, రామ్‌నాయక్ తండా, సుబ్బక్కపల్లి, బాసింగ్ పల్లి, పెద్దాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడారు. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఏ రాజకీయ నేపథ్యం ఉందని రెండు సార్లు ఎమ్మెల్సీ అయిందని, కేవలం డబ్బులతోనే పదవి అనుభవిస్తున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు చిటమట రఘు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య, మహిళా ఉపాధ్యక్షురాలు కట్కూరి రాధిక, మండల అధికార ప్రతినిధి అక్బర్, టౌన్ ప్రెసిడెంట్ సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసంతో పాటు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పలు పాఠశాలల్లో అధికారులు, దాతలు పాల్గొని పెన్నులు, నోట్‌బుక్స్, బ్యాగులు అందజేశారు.

\- సాక్షి నెట్‌వర్క్



ఏటూరునాగారం: నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న హెడ్మాస్టర్ రాజన్న



ఏటూరునాగారం: కోలాటం వేస్తున్న విద్యార్థినులు



మంగపేటలో..



వెంకటాపురం(ఎం)లో..



గోవిందరావుపేట: ప్రోత్సాహకాలను అందజేస్తున్న పూర్వ విద్యార్థులు



మంగపేట: బ్యాగులు అందజేస్తున్న దాతలు

చెట్ల పొదల్లోకి దూసుకెళ్లిన లారీ



వాజేడు: చెట్ల పొదల్లో ఉన్న లారీ

వాజేడు: మండల పరిధిలోని పాయబాటలు గ్రామ సమీపంలో ఓ లారీ ఒక్కసారిగా అదుపు తప్పి రోడ్డు పక్కనున్న చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ వైపు నుంచి వస్తున్న లారీ పాయబాటలు గ్రామం దాటగానే ఒక్కసారిగా అదుపుతప్పింది. దీంతో రోడ్డు పక్కనున్న చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో రహదారిపై ఇతర వాహనాలు, ప్రయాణికులు లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు.

రైతుల సంక్షేమమే పీఏసీఎస్ లక్ష్యం



వాజేడు: జెండాకు వందనం చేస్తున్న సిబ్బంది



కాటారంలో..

కాటారం: రైతుల సంక్షేమమే లక్ష్యంగా పీఏసీఎస్ సేవలు అందిస్తుందని సీఈఓ ఎడ్ల సతీష్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో మంగళవారం సహకార వారోత్సవాల జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. సీఈఓ సహకార సంఘం జెండా ఆవిష్కరించి మాట్లాడారు. సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది గోపాల్, రాజబాబు, హైమద్, నిరంజన్, సాంబమూర్తి, పవన్, కార్తీక్ పాల్గొన్నారు.

వాజేడు: మండల కేంద్రంలోని స్థానిక సహకార సంఘం వద్ద మంగళవారం 70వ అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా జెండాను సంఘ సెక్రెటరీ సోమ సత్యనారాయణ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ రైతు సంఘ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తూ వారు కూడా అభివృద్ధి చెందాలని అన్నారు.

మహాముత్తారం: సహకార వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో సీఈఓ మార్క శ్రీధర్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మేడయ్య, శ్రీనివాస్, లక్ష్మయ్య, సదానందం, పుట్టల బాపు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి బాటలు



భూపాలపల్లి అర్బన్: వెంకటరమణారెడ్డికి స్వాగతం పలుకుతున్న నాయకులు



మొగుళ్లపల్లి: ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న గండ్ర వైశాలిరెడ్డి

- ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి



భూపాలపల్లి అర్బన్: దివ్యాంగుడిని ఓటు అడుగుతున్న వెంకటరమణారెడ్డి



శాయంపేట: ప్రచారం నిర్వహిస్తున్న గండ్రజ్యోతి

భూపాలపల్లి అర్బన్: రాష్ట్రంలోని పల్లెలన్నీ అభివృద్ధి చెందుతున్నాయని.. గ్రామాల అభివృద్ధికి ప్రధాన కారణం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం భూపాలపల్లి మండలంలోని రాంపూర్, గొల్లబుద్ధారం, చికెన్‌పల్లి, దూదేకులపల్లి, దీక్షకుంట గ్రామాలలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి ప్రజా ఆశీర్వదయాత్ర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ.. నాణ్యమైన 24 గంటల కరెంట్ ఇస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని వద్దని.. కేవలం మూడు నాలుగు గంటలు చాలు అంటున్న కాంగ్రెస్ పార్టీ కావాలా ఆలోచించాలని కోరారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా మొక్కవోని దీక్షలో పోడుహక్కు పత్రాలు కల్పించినట్లు తెలిపారు. రాష్ట్రం ఎవరి చేతిలో ఉంటే సుభిక్షంగా సుపరిపాలన సాగుతుందో ప్రజలు ఆలోచన చేసి ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో సరైన నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. ఆరు శాతం ఉన్న గిరిజన రిజర్వేషన్లు 12 శాతానికి పెంచాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని అడిగినప్పటికీ సహకరించడం లేదన్నారు. సీఎం ప్రత్యేక చొరవతో అసెంబ్లీలో చట్టం తీసుకువచ్చి ప్రత్యేక తీర్మానం చేసి విద్య, ఉద్యోగ రంగాల్లో 12శాతం రిజర్వేషన్ కల్పించినట్లు వివరించారు. రూరల్ గ్రామాల్లో ప్రధాన పోడుపట్టాల సమస్యను ఎన్ని అడ్డంకులు ఎదురైనా మొక్కవోని దీక్షలో నిలిచి హక్కు పత్రాలు కల్పించినట్లు తెలిపారు. అటవీ అధికారులతో ఎన్నో ఏళ్లుగా ఇబ్బంది పడుతున్న రైతుల బాధను తన బాధగా భావించి శాశ్వత విముక్తి రైతులకు కల్పించినట్లు వివరించారు. ఎన్నికల సందర్భంలో కొంతమంది వచ్చి రెండుసార్లు ఓడిపోయాను అవకాశం కల్పించాలని మాట్లాడుతుంటారని, అలాంటి వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు.

గండ్ర వైశాలిరెడ్డి ఇంటింటా ప్రచారం..

మొగుళ్లపల్లి: మండలంలోని వేములపల్లి గ్రామంలో గండ్ర వెంకటరమణారెడ్డి కోడలు గండ్ర వైశాలిరెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన గండ్ర వెంకటరమణారెడ్డిని మళ్లీ ఓటేసి గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, జెడ్పీటీసీ జోరుక సదయ్య, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ కోడారి రమేష్, వైస్ ఎంపీపీ పోల్నేని రాజేశ్వర్‌రావు, చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవి పాల్గొన్నారు.

ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి

శాయంపేట: బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందని వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండలంలోని నర్సింహులపల్లి, గట్లకానిపర్తి, సూరంపేట, కొత్తగట్టు సింగారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

చిట్యాల: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు మడికొండ రవీందర్‌రావు, మండల ఉపాధ్యక్షుడు గుర్రపు తిరుపతి గౌడ్ కోరారు. మంగళవారం మండలంలోని అందుకుతండా, ఏలేటి రామయ్యపల్లి గ్రామాలలో వేర్వేరుగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు గండ్ర వెంకట రమణారెడ్డి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేపట్టారు. అనంతరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అన్వర్‌పాషా, అజ్మీ గోపాల్, హట్కారి వెంకట్ బీఆర్ఎస్‌లో చేరారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ గణపతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కూర మహిపాల్, సర్పంచ్ సిద్దంకి భాస్కర్, నాయకులు నోముల నాగరాజు, రాజ్‌నాయక్, దాసరి తిరుపతి, జన్నె యుగేందర్ ఉన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న మేనేజర్ శ్రీనివాసరావు

మల్హర్: తాడిచర్ల తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో మండలంలోని తాడిచర్లలో ఆర్థిక అక్షరాస్యతపై బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు మంగళవారం గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత, బ్యాంక్ అందిస్తున్న సేవలు బీమా, సామాజిక భద్రత పథకాలు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజనపై ఎంవీ రూరల్ ఫోక్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ కళాజాత వారిచే మాటలు, పాటలు, మ్యాజిక్ షో ద్వారా గ్రామస్తులకు వివరించారు. అలాగే నగదు రహిత లావాదేవీలు, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాజాత సిబ్బంది, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

గెలిపిస్తే రైల్వే లైన్ తీసుకొస్తా..



చిట్యాల: సమావేశంలో మాట్లాడుతున్న చందుపట్ల కీర్తిరెడ్డి



టేకుమట్ల: మహిళలతో మాట్లాడుతున్న కీర్తిరెడ్డి

- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి

చిట్యాల: నియోజకవర్గంలోని బీజేపీని గెలిపిస్తే ఈ ప్రాంతానికి రైల్వేలైన్ తీసుకొస్తానని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. భూపాలపల్లిలో బీజేపీ గెలిచిన తరువాత వెంటనే రైల్వే లైన్ ప్రతిపాదనలు పంపి ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరు ఏ పార్టీలో ఉంటున్నారో తెలువని దుస్థితి నెలకొందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అభివృద్ధి పేరు చెప్పుకుని సొంత అభివృద్ధి కోసం పార్టీ మారిన విషయం అందరికీ తెలుసన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు ఇంట్లో రెండు పార్టీలు ఉన్నాయని అన్నారు. సామాజిక న్యాయం వైపు బీజేపీ పయనిస్తుందన్నారు. భూపాలపల్లికి రైల్వే మార్గంతో పాటు మైనింగ్, టెక్నిక్ ఇన్‌స్టిట్యూట్, కేంద్రీయ విద్యాలయం తీసుకొచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేందర్, రాష్ట్ర నాయకులు నాగపూరి రాజమౌళి, మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, నాయకులు ఇందిర, నర్సయ్య, రాజు, శేషి, మాచర్ల రఘు, పెరుమాండ్ల రాజు, అనిల్, రాయిని శ్రీనివాస్, మైదం శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆశీర్వదించి గెలిపించాలి

మీ ఇంటి ఆడబిడ్డగా తనను ఆశీర్వదించి గెలిపించాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి ఓటర్లను కోరారు. మంగళవారం మండలంలోని నవాబుపేట, ఏలేటిరామయ్యపల్లి, చింతకుంట రామయ్యపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం చేపట్టారు.

టేకుమట్ల: నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరవేయాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. మీ ఆడబిడ్డను తనకు ఒక్కసారి అవకాశం కల్పించాలని కోరారు. మహిళలకు అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అరెపల్లి మాజీ సర్పంచ్ కుర్రె పద్మ బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కలిసికట్టుగా పని చేద్దాం..



అభివాదం తెలుపుతున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: కలిసికట్టుగా పని చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువద్దామని భూపాలపల్లి ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్రసత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్‌లతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో పదేళ్ల సీఎం కేసీఆర్ పాలనలో అధికార దుర్వినియోగం, అవినీతి సొమ్ముతో సీఎం కేసీఆర్ కుటుంబంలో అహంకారం పెరిగిపోయిందన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, టీపీసీసీ సభ్యుడు చల్లూరి మధు, నాయకులుచల్లూరి సమ్మయ్య, బుర్ర కొమురయ్య ఉన్నారు.